మూలం:

# కృషన్ చందర్

శరీరం ఒంటరిగా ఉంది. సముద్రం నిద్ర పోతోంది. ఆకాశంలో చందమామ ప్రకాశిస్తున్నాడు. నేను చందమామతో చెప్పాను:

'నీతో కొద్దిగా మాట్లాడాలని ఉంది!'

మాట్లాడవోయ్'— చిఱునవ్వు చిలకరిస్తూ అన్నాడు చందమామ. వెన్నెల దూర దూర తీరాలకు ప్రాకి పోయింది—

నేనేమీ మాట్లాడకుండా, యిసుక వేపు చూస్తూ ఉండిపోయాను. సంభాషణ ఎలా ఆరంభించాలో తెలీక తికమక పడుతున్నాను. ఆ యిసుక తిన్నెల మీద మౌనం విశ్రమించింది— వెన్నెల కురుస్తూ ఉన్నా, ఆ తీరం మలినంగా, మచ్చలతో నిండిపోయి ఉంది— నాలో ఉత్సాహం రేకెత్తించి, నాచేత మాట్లాడించే శక్తి అక్కడున్న కాంతికి లేదు— చాలా దూరం వరకు కలియ జూశాను— ఇసుకకు కళ్ళుంటే గదూ నన్ను చూడ్డానికి—ఒడ్డు కాంతి లేని తన వక్షస్సు విప్పుకు ఉంది— ఇసుకలో అక్కడా అక్కడా పొడుగాటి, అందంచందంలేని బెడ్డకి మల్లే వాడిగా ఉప్పు గరికె దుబ్బులు మొలిచి ఉన్నాయ్— దూరం నుంచి వచ్చిన కెరటాలు ఒడ్డును తాకి, తమ స్మృతి చిహ్నాల్ని విడిచి చక్కా పోతున్నాయ్ — అరుచిప్పలు గడ్డికి మధ్య నున్న మరగ, ఎవరో వచ్చి వెళ్ళిపోయినట్టు చాటి చెబుతున్నాయి—

'మాట్లాడ వేమిటయ్యా?' ... ప్రశ్నించాడు చందమామ—

'ఓ అమ్మాయి ఉంది—' అన్నాను నేను—

'అమ్మాయా?' చిన్న నవ్వు విసిరాడు చందమామ.

'నేనామెను ప్రేమించేను'.

'ప్రేమా!' చందమామ నక్షత్రాల వేపు తిరిగి అన్నాడు! 'నాతో ఎప్పుడు ఎవ్వరు మాట్లాడినా ఆ విషయం తప్ప వేరే విషయమై మాట్లాడరు. ఎప్పుడు చూసినా యీ ప్రేమ విషయం తప్పిస్తే వేరే విషయమే రాదు నాదగ్గరికి— వేలకొలది ఏళ్ళ నుంచి యీ ఒక్క మాటే వింటూ వచ్చాను. ఎవర్ని చూసినా యీ మాటే చెబుతూ ఉంటారు. — ఏం బాబు నాతో మాటాడేందుకు వేరే మాటలే లేవా?'

'—ఎందు కంటే నువ్వు సౌమ్యుడవని... ... మధురమని...' నేను చందమామతో చెప్పాను పోతున్నాను! నువ్వే చెప్పవయ్యా, ఎప్పుడయినా ఎవరయినా సూరయ్యతో చెప్పేరుటయ్యా నేనో అమ్మాయిని ప్రేమిస్తున్నానని. నిజానికి మండిపోయే సూరయ్యని చూస్తుంటే చటుక్కున గొడుగు జ్ఞప్తికి వస్తుందిగాని, అమ్మాయి తలపుకి వస్తుందా?'

చందమామ నవ్వాడు. దూరదూర తీరాలకి నక్షత్ర హారాలపేటలు వెళ్లి పోయాయి — నా తలపుల మధ్య పవిత్ర స్వర్లోక గంగ మెదలింది—

చందమామ అన్నాడు: 'నువ్వొక ప్రియుడిలా ప్రగల్భాలు పల్కడమేనా, ముఖ్యమయిన ముక్కలు చెబుతావా? చెప్పదల్చుకున్న దేదో దబ్బున చెప్పేసెయ్.

నే నన్నాను! ఓ అమ్మాయుంది!

చందమామ- విన్నానయ్య బాబు నేను. ఆ అమ్మాయెక్కడుంది? ఇప్పుడు నీతో ఎందుకు రాలేదు?'

నేను- 'ఈ తీరానికి చాలాదూరంగా ఒక నగరం ఉంది. ఆ నగరంలో చాలా దూరంగా ఒక వీధి ఉంది. అవీధిలో చాలా దూరంగా ఒక యిల్లు ఉంది. ఆ యింట్లో చాలా దూరంగా ఒక గది ఉంది!

చందమామ—' ఆ.. ఆ...వెంటిలేటర్ లోంచి తొంగి చూస్తున్నాను. ఆపిల్ల యిప్పుడు మంచం మీద కూర్చుని, చిన్న తల పోసు కుంటూ కళ్లంట నీరు కారుస్తోంది. ఆ తర్వాత ?'

నేను—'మేం ఒకళ్ళ నొకళ్ళం కల్సుకో లేక పోయాం. ఎందుకంటే వాళ్ళ అమ్మా నాన్నా, వాళ్ళ ధర్మం, సంప్రదాయం, నాధర్మం సంప్రదాయం వాళ్ళ ఆచారవ్యవహారాలూ, నా ఆచార వ్యవహారాలూ అన్నీ ఒకటికొకటి భిన్నంగా ఉన్నాయ్-- అందుకే మేమిద్దరు కల్సుకో లేక పోతున్నాం!

చందమామ—! మీకళ్ళూ కళ్ళూ కలుసుకోలేదా ఎప్పుడూ?'

నేను — 'ఆ' కలుసుకున్నాయ్

చందమామ— 'ఎవరి చేతి వేళ్ళనో తెలుసుకో లేనంతగా కలుసుకో లేదా ఆమె వేళ్ళూ నీ వేళ్ళూ ఎప్పుడూ?'

నేను— 'ఆ, కలుసుకున్నాయ్!

చందమామ— 'ఈ పెదవులూ..., ఈచేతులూ ఈ వేళ్ళూ ఒకటిలో ఒకటి మాట్లాడుకో లేదా? అంటే నువ్వొకటి అర్థం చేసుకోడం, ఆమె వేరొకటి అర్థంచేసుకోడం, అంటే నీదో మాటా, ఆమెదో మాటా.''

'లేదు... లేదు... మాయిద్దరిదీ ఒక్కటే మాట.

'ఆ వెతల్లో నువ్వు గులాబీలు తురిమి నప్పుడు ఆమె కో రకం వాసనా, నీకో రకం వాసనా తగల్లేదు కదా?'

'లేదు— లేదు. మాయిద్దరికీ ఒక్కరకం వాసనే వేస్తుంది!

'అయితే సరే!!'— చందమామ నిర్మలతకి మల్లే అన్నాడు! అయితే అదే మాట, అదే సువాసన సత్యం! మిగతా వన్నీ, అబద్ధం'!

'అయితే అబద్ధం సత్యం మీద ఎందుకు విజయం పొందాలి? ఆమె నన్నెందుకు కలుసుకో లేక పోతుంది? మేమిద్దరం వేర్వేరు తెప్పల్లో ఎందుకు కొట్టుకు పోతున్నాం? ఓయ్ చందమామ! వీటికి సమాధానం చెప్పవయ్యా?'

'ఇటు చూడూ!' చందమామ అన్నాడు! ''ప్రేమ భావనలో లేదు, ఆదరణలో ఉంది. అది ఉద్దేశంలో లేదు, సంఘర్షణలో ఉంది— కొత్త పాతలకి; మంచి చెడ్డలకి; అందవికారాలకి జరిగే ఈ సంఘర్షణలో ఒక్కోసారి అబద్ధం సత్యం మీద విజయం పొందుతూంటుంది. రెండు జీవితాలకి బదులు రెండు సమాధులు ఏర్పడుతాయి. ప్రేమ ఎటునుంచి ఎటు పరిణామం చెందుతుందో చూశావా? ఒకప్పుడు తన ప్రియురాలిని జుట్టుపట్టుకు బరబరా యీడ్చుకుపోయి కొండ గుహల్లో ఉండే పురుషుడు నేడు ఆమె వెంట్రుకల రంగుని గురించి గానం చేస్తున్నాడు. ఒకప్పుడు స్త్రీ ఐదుగురిచొప్పున, పురుషుడు ఐదేసివందల స్త్రీల చొప్పున పెళ్లిళ్ళు చేసుకొనేవారు. కాని యిప్పుడు చూడు, అంధకారం ఎంత పల్చబడిందో! కొన్ని వేల

## కృతజ్ఞత

ఒక కంపెనీలో యిద్దరు భాగస్థులు అధిపతులుగా వున్నారు. వారు తమ మేనేజరును గదిలోకి పిలిచి అందులో ఒక భాగస్థుడు యిలా అన్నాడు:

"మేము వ్యాపారం ప్రారంభించి నప్పటినుండి చూస్తే గత సంవత్సరం చాలా లాభాలు వచ్చాయి మాకోసం మీ రెంత కష్టపడి పనిచేసిందీ మాకు తెలుసు. మీకు మా కృతజ్ఞతను తెలుపుతూ ఒక వెయ్యి రూపాయలు చెక్కు బహుమానంగా యివ్వబోతున్నాం"

మేనేజరు వందనా లర్పించాడు.

"అవును. వచ్చే యేడు కూడా యిలా లాభాలు వస్తే ఆ చెక్కుమీద సంతకాలు పెడతాం" అన్నాడు రెండవ భాగస్వామి.

జీవితపు యింటి చూర్పు, ప్రేమవల్ల ప్రకాశిస్తున్నాయ్!'

'నే వెడుగుదురా' అన్నాను నేను.

'మరి ఆమెకి తెలుసా?' చందమామ అడిగేడు.

'ఆమెకే తెలుసును' నా సమాధానం.

'అయినా మీ రిద్దరూ కలియడం లేదటయ్యా?' చందమామ అడిగేడు.

నే నేమీ మాట్లాడకుండ ఋదింపేసుకున్నాను. మంచిస్వరంలో అన్నాను—'ఆమె అంటోందీ...

నా మాట మొదట్లోనే తుంచేస్తూ అందుకున్నాడు చందమామ: "ఆవిడ ఏమిటి అంటున్నదీ నాకు చెప్పకు నువ్వు. ఆమెనే నాతో చెప్పనీయ్. ఆ అమ్మాయిని నాయెదటికి తీసుకురా" అనేసి చందమామ మేఘాల దుప్పటి కప్పుకుని ఆకాశం అనే నీలి రంగుడాబా మీద నిద్రపోయాడు. వెరాశతో నేను సముద్రతీరం విడిచి పోయాను.

తర్వాత ఎన్నో వెన్నెల రాత్రులు గడిచిపోయాయి. గాలులు ఎంతెంతో దూరతీరాల నుంచి పూల సుగంధాన్ని మోసుకొచ్చేవి. కెరటాలు సముద్రంలో పండి ఒలిచిన్నవల్ని, నక్షత్రాల్లా ప్రకాశించే ముణుల్ని, ఏవేవో ళ్ళాల్ని మోసుకొచ్చేవి— ఎవరి కోసం భూమి, ఆకాశం సముద్రం కలిసి ఆ తీరాన్ని శోభాయమానంగా తయారు చేసేదో, ఆ అందాల బాల రాలేదు. నావికులు తెర చాపల్ని ఎత్తి తమతమ నావల్ని దూర తీరాలకు నడుపుకు పోయారు. అలసిపోయిన కళ్ళతో చంచలమైన వేసలు సీళ్ళల్లో యీదులాడుతూ నలుపెంకలా వలియ జూశాయి. గాలి నెమిలి పింఛాలకి మల్లే ఉన్న కొబ్బరి ఆకులమధ్య పొంచి ఉండి దూరాతిదూరంలో మసిలే ఎవరివో అడుగుల చప్పుడు మోసుకొస్తోంది— సముద్రుని వికలమైన వేళ్ళు ఒడ్డునే సితారుని విడిచేసి, ఒక సహో విషాద గీతం ఆలపిస్తోంది. అయినా ఆమె జాడ లేదు. నేను నిరీక్షిస్తూనే ఉన్నాను. చందమామ ఎదురుచూస్తూనే ఉన్నాడు. సముద్రుడు నెమ్మది నెమ్మదిగా ఏడ్వసాగేడు. అయినా ఆమె రాలేదు.

ఆమె వచ్చింది. ఆర్ద్రాత్రి చందమామ లేడు. సముద్రతీరం లేదు, సముద్రం లేదు. ఒక చీకటి గది. మత్తెక్కించే ఒక సోఫా. వాజుల్లో గులాబీపూవులు— వున్నాయి. రేడియోగ్రాం నుంచి మున్నాలు వేస్తున్న సంగీత స్వరం వినిపిస్తోంది— ఆమె నాకు దగ్గరగా కూర్చొని చెబుతోంది—"మాయమ్మ, అంటోంది— నేను నిన్ను పెళ్ళాడితే, తను విషం తిని చస్తాదట.'

నే నన్నాను— 'మానాన్న అంటున్నాడు— తను బ్రతికుండగా యీ పెళ్ళి జరగడానికి వీల్లేదట. నీకూ తెలుసుగా మానాన్న ఎంత పెద్దమనిషో— స్వర్ణా! ఆయ నెంత పెద్దమనిషంటే — వార్తా ప్రతికల్లోని శీర్షికలు చూడ్డమంటేనే భయం?

స్వర్ణ అంది:' మాఅన్నయ్య అంటున్నాడు—వాడు నిన్ను పిస్తోలుతో కాల్చేస్తాడుట.'

నేను భయంతో అడిగేను—"అయితే ఎలా?'

స్వర్ణ చెప్పింది.' వాళ్ళు వచ్చేనెల్లో నా పెళ్ళి చేసేస్తారుట,' అని ఆమె ఏడ్వసాగింది—
నేనూ ఏడుస్తున్నాను.

మే మిద్దరం కలిసి ఏడుస్తున్నాం. బాగా ఏడ్చిన మీదట మేమిద్దరం ఓ నిశ్చయాని కొచ్చాం. చావ నయినా చస్తాంగాని మా ప్రేమ వ్రతం నిజమైనదని రుజువుచేస్తాం.

'నువ్వు లేకుండా నే నుండలేను!' అంటోంది స్వర్ణ.

'నేకూడా అంతే!' నాపెదవులు ఆమె పెదవులతో చెబుతున్నాయి— 'ఉ...!'

దీర్ఘంగా నిట్టూర్చి అన్నది స్వర్ణ:! "ఈలోకం ఎంత కర్కశమైందీ! మనం బ్రతకడం కూడా కష్టమై పోతోంది. తీరిగ్గా ప్రేమించుకోడానికి కూడా వీల్లేకుండా చూస్తోంది— ఈ లోకంలోని వాళ్ళతో మనకేం పని? ప్రేమించుకోడమే మనక్కావలిసింది— ' స్వర్ణ కాస్త ధైర్యంగానే చెప్పింది.

'రా, యీ సమాజం మీద తిరుగుబాటు చేద్దాం' నేను అన్నా.

' ఆ... ఆ... ఆమాట ఎత్తకోకండి' స్వర్ణ అన్నది— 'నాకు భయ మేస్తోంది'.

నేను మాట్లాడేదు.

నిశ్శబ్దం భరించరాని దయింది— స్వర్ణ సన్నగా ఏడుస్తోంది— చివరికి కన్నీళ్ళు తుడుచుకొని, పెదవుల లిప్స్టిక్ సరి చూచుకొని, అన్నది: 'నా ఉద్దేశం యేమిటంటే మనిద్దరం చస్తే సరి!

'అవును ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా చూస్తే అదే మేలనిపిస్తోంది.' ఆమెను నెమ్మదిగా ఆలింగనం చేసుకొంటూ అన్నాను.! మనం బ్రతకడమే దుర్భర మని తోచిన సమయంలో చచ్చి పోదాం. కాని చావడం ఎలా?'

'ఒహో!' స్వర్ణ అంది! "ఇది మాత్రం చాలా తేలిక. బజార్నుంచి రెండు తాళ్ళు కొనుక్కొచ్చి ఉరులు పోసుకు చస్తాం!"

'విధానం చాలా మంచిదే,' బుర్ర ఊగిస్తూ అన్నాను. 'ఇది ఆలోచించు—, ఉరిపోసుకుంటున్నప్పుడు తాడు తెగిపోతే? లేకపోతే మరి ఒకరికి సరిగ్గా పడి, రెండో వారికి సరిగ్గా పడకపోతే? ఒకరు బ్రతికి రెండో వారు చచ్చిపోతే? అప్పుడెలా?'

ఆలోచించి, ఆలోచించి యీ పద్ధతి మంచిదికాదని రద్దు చేసేశాం.

'ఇప్పుడేం చెయ్యడం?' అలసి పోయిన స్వర్ణ కనుబొమలు బిత్తరి పాటువల్ల యింకా విశాలమైనయ్. వేగిరం మరో ఉపాయం చెప్పు' అంది.

నేనన్నాను: 'బజారు నుంచి విషం కొనుక్కొచ్చి!'

'అరే ఒద్దొద్దు,' — గబగబా అనేసిందీ స్వర్ణ— విషం తింటే ముఖం పాడయిపోతుంది! నా స్నేహితురాలొకావిడ ప్రేమ భగ్నమైతే విషం తినేసింది. ఆమె ముఖం యింకా తలపు కొస్తునే ఉంది!" స్వర్ణ శరీరం అసహ్యంతో కుంచించుకు పోయింది.

ఇంకే వాదనా లేకుండా పై ఉపాయాన్ని రద్దు చేసేశాను.

తర్వాత చావడానికి చాలా ఉపాయాలు ఆలోచించాం. కొన్ని స్వర్ణకి నచ్చక, కొన్ని నాకు నచ్చక త్రోసి రాజేశాం.

స్వర్ణ చాలా కోపంతో అంటోంది —'బలే చిక్కొచ్చి పడింది. మనం అనుకున్నాం బ్రతకడం కష్టమని— ఇప్పుడు తెలుస్తోం దేమిటంటే చావడం అంత కన్నా కష్టం అని.'

ఆలోచించగా ఆలోచించగా నాకో మంచి ఉపాయం తట్టింది— ఆ ఉపాయం తట్టడమే తడవుగా సంతోషంతో ఎగిరి గంతేసి అన్నాను— 'స్వర్ణా, విను! ఇది బలే మంచి ఉపాయం. నీపెళ్ళికి ముందురోజున సముద్రం ఒడ్డుకు వెళ్దాం. సముద్రంలో మునిగి ప్రాణాలు విడుద్దాం.'

'మునిగి పోవడం కష్టంగా ఉండదు కదా?'— సంకోచిస్తూ అడిగింది స్వర్ణ.

' ఉన్నా, ఏమీ కష్టం ఉండదు!' అన్నా నవ్వి మునిగి పోయిన వాడిలా అన్నాను - 'ఏమో! - మొదట నీరు పాదాల వరకు, తర్వాత మోకాళ్ళ వరకు, ఆ తర్వాత నడుము వరకు, అలా పీకల వరకు మునిగాక, ఆ తర్వాత ఇద్దరి చేతులు ఒకళం పట్టుకొని, ఒకరి మొహాలు చూసుకుంటూ కెరటాల్లో మునిగి పోతాం. సముద్ర గర్భంలో ఒక శరీరంగా ఏకమై పోయి మేం తేలియాడుతూ, పగడపు ఉద్యాన వనాల్లో కిలకిల్లాడే 'స్వర్గ' పేరుకు మళ్లీ మారుమ్రోగి, స్వర్గం చేరుకుంటాం.'

"ఓహో! ఎంత అందమైన ఊహ అబ్బాయిగారూ! స్వర్గం నా చేతి గోళ్ళల్లో ఉంటోంది—' ఇప్పుడే మునిగి పోతూ 'అక్కడికి పోదామని ఉంది నాకు.'

నే నన్నాను - 'ఇప్పుడే కాదు. నీ పెళ్ళికి ఓ రోజు ముందు పోదాం. ఆవేళ చందమామ కూడా ఉంటాడు.

'చందమామలో మనకేం పని?' నా మాట అర్థం గాక అడిగింది స్వర్ణ.

నేనన్నాను—' ఏమీలేదు, చందమామ నిన్ను పిలవమన్నాడు.'

స్వర్ణ కింకా నా మాటలు అర్థం కావడంలేదు. ఆమె మృత్యుదేవత పంపిన కబురనుకుంటోంది గాని, చందమామ అనుకోవటంలేదు.

చివరికి మేం నిర్ణయించుకున్న రోజు రానే వచ్చేసింది. ఆ రోజు స్వర్ణ పెండ్లి కూతురు ముస్తాబులో ఉంది. కాసులు బొట్టు. ఆవేళ ఆమె పెళ్ళి కూతురై నాతో వచ్చి పోదానికి వచ్చింది — ఆకాశంలో చందమామ ఉన్నాడు—మునిగి పోవడానికి వేగంగా సముద్రం ఒడ్డు వెంట బయలు దేరాం. చంద్రుడు ఎప్పటిలా ఎంతగానో ప్రకాశించాడు.

చంద్రుడన్నాడు— 'పాపం స్వర్ణా! ఈ వెన్నెల రాత్రి ఎంత మధురం కలిగిస్తోందో ఈ రాత్రి వచ్చినా వానికి కాదు. బ్రతకడానికి, బ్రతికి పచ్చని పంట పండించుకోడానికి!'

స్వర్ణ చెప్పింది— 'కాని నేనేం చేసేది? నాకు వేరే గత్యంతరంలేదు. నా స్థితిలో ఉనం నీ కర్థం కాదు. చందమామా. నేనితన్ని పెండ్లాడితే నా ఆత్మ విషం తిని ఎలాగూ చస్తుంది — ప్రతిదినం ఈకాలం ఎన్నా నేను భరించుకోలేను!

"ఎవరూ విషం తినేది? ఎవరు విషం తిన్నారూ? షైలాక్ కుమార్తె? మజ్నూ లైలా? జూలియెట్ కూడా? లేక రోమియో అన్నా? ఎవ్వరూ విషం తినలేదే? ఒకరి ప్రేమనుంచి మరలించడానికి పరోక్షరు కావటం ప్రేమికులే చస్తారు. ఒకరి కై ఒకరు ప్రాణాలిస్తున్నారు. ఎక్కడో ఓ సింహ అజాగ్రత్తతో ఏదీ ప్రమాదమైతే ఎవరిదో మందిరం జీవితం నీటి బుడగలాగ "పడిపోతుంది కాలం ప్రేమికులే మరణిస్తున్నారు, అలా చాలా కాలం మనసు పలుకుతూంగా బ్రతుకుతున్నారు."

"కాని మా నుంచి ఆ బంధానికి దుఃఖం కలుగుతుందేమో?" నెమ్మదిగా అంది స్వర్ణ.



అజంతా శిల్పం

ఫొటో: శ్రీ

బి. వీరయ్య

"దుఃఖం లేని చో ప్రేమే లేదు" — అంద మామ అంటున్నాడు — "ప్రేమనేది ఓ సృష్టి. చిగురు భూదేవి పత్రంలోంచి బయటికి రావాలి. అప్పుడు భూదేవి తన స్థలంనుంచి తొలగిపోవలసి వస్తుంది. కమలాన్ని పుష్పంగా చెయ్యాలంటే, సరోవరంలోని అలల్ని చీల్చి. పీటి అడుగు నుంచి పైకి లేవనెత్తాలి. అది తప్పిస్తే వేరే మార్గమే లేదు" స్వర్ణా! ఇది కష్టం ఉంది ప్రత్యేక సృష్టిలో!"

స్వర్ణ త్వరత్వరగా నా చేతిని తన చేతిలోనికి తీసుకుంటూ అన్నది: "ఈ పిచ్చి చంద్రుని మాట వినవద్దు. పద త్వరగా దుక్కళ్ళనుంచి పోదాం."

చందమామ యింకా ఏదో చెబుతూనే ఉన్నాడు. మేము ఒడ్డునుంచి సముద్రంలోకి వెళుతున్నప్పుడు ఏమిటో చెబుతూనే ఉన్నాడు. కెరటాల్లో ప్రవేశించాక కూడా ఏదో చెబుతూనే ఉన్నాడు. ఒక సారిగా చంద్రుడు మాట్లాడటం మానేశాడు. కెరటాల కోలాహలం హెచ్చిపోయింది. మొదట నీళ్ళు పాదాలవరకు, తర్వాత మోకాళ్ళవరకు, ఆ తర్వాత నడుముల దాకా వచ్చాయి. ఒక్కసారిగా ఎవరో గట్టిగా అరవడం వినబడింది. ఆ కంఠ స్వరం ఎటునుంచి వినిపిస్తున్నదని గ్రహించి, ఎటువైపు తిరిగాం. మాకు చాలా దూరాన ఓ వ్యక్తి నీటిలో కొట్టా చేతులూ చిరచిరా దాదు కుటూ అరుస్తున్నాడు "నన్ను రక్షించండోయ్! నన్ను రక్షించండోయ్!" అని.

నేను వెంటనే స్వర్ణ చేతిని విడిచేసి. ఈదుకుంటూ పోయి, నీళ్ళల్లో మునిగిపోతున్న ఆ వ్యక్తిని ప్రమాదంనుంచి తప్పించి, ఒడ్డుకు చేర్చాను. ఆ మనిషి పూర్తిగా స్పృహ కోల్పోయి ఉన్నాడు. పాలిపోయిన ముఖం. పెరిగిన గడ్డం. కళ్ళు మూతలుపడి ఉన్నాయి. శ్వాస నెమ్మది నెమ్మదిగా ఆడుతోంది. అది చూసిన స్వర్ణ

## అంతే —

**శ్రీశ్రీ**

బల ప్రదర్శనములు చేసే ఒక బలశాలి థియేటరు యజమానితో యిలా అన్నాడు:

"పెద్ద బరువైన రాయి నా తలపై పెట్టుకుంటాను. నా శిష్యుడు అర్ధ మణుగు బరువు గల గొడ్డలితో తన శక్తి కొద్దీ గట్టిగా కొట్టి ఆ రాయిని రెండు ముక్కలు చేస్తాడు."

యజమాని ఆశ్చర్యంతో యిలా అన్నాడు:

"చాలా అద్భుతంగా వుంది. కానీ నీ తల మాటేమిటి? నీ కేమీ బాధ కలుగదా?"

నిర్లక్ష్యంగా చెయ్యి విసురుతూ బలశాలి యిలా అన్నాడు:

"కలుగుతుంది. అందు కోసమే నేనీ ఏస్ప్రిన్ పొట్లం ఎప్పుడూ జాగ్రత్త చేసుకుంటాను."

కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. నా చేయి పుచ్చుకొని— అంది—"ఇతను కూడా మనలాటి వాడులా ఉన్నాడు."

"అభాగ్యుడు!" నేను భావాతిరేకంతో అన్నాను: కూడు స్వర్ణా! ఇదీ ప్రేమంటే! నిజమైన ప్రేమ!'

నెమ్మదిగా అతని కళ్ళు తెరచు కున్నాయి. అటూ ఇటూ చూసి, చాల నీరసస్వరంతో అన్నాడు: 'రొట్టె! ఎక్కణ్ణుంచయినా రొట్టె ముక్క తెచ్చి పెట్టండి!... ఆరు రోజుల్నుంచి ఏమీ తినలేదు... నేను!'

మేమిద్దరం నిశ్శబ్దంగా నిల్చున్నాం. మేమిద్దరం, — స్వర్ణా, నేనూ, ధనిక వర్గానికి చెందిన వాళ్ళం, ప్రేమించు కున్న వాళ్ళం, ప్రేమ కోసం చస్తున్న వాళ్ళం, రొట్టె ముక్క కోసం కూడా చచ్చే వాళ్ళుంటారని అప్పటి దాకా తెలిసీ తెలీదు. ఒక్క సారిగా స్వర్ణ నన్నూ, నేను స్వర్ణనీ చూచుకున్నాం. ఒక్కక్షణంలో మాకు తెలిసొచ్చిందేమిటంటే— ప్రేమ కోసం యిలా చచ్చి పోవడం నిరర్థకం, వ్యర్థం, తప్పు, శుద్ధపొరపాటని ప్రేమకోసం యింకో పని చెయ్యాలి. చావడం కన్నా ఇంకా ముందుకు పోవాలి.

మళ్ళా ఈవేళ వెన్నెల రాత్రి. చంద మామతో చెబుతున్నాను నేను! స్వర్ణకు నాకు పెళ్ళిళ్లయి పోయాయి — స్వర్ణకొక ఇల్లూ ... పిల్లలూ... వంశమూ, మిత్రులూ జీవితం ఏర్పడ్డాయి— నాకూ ఒక యిల్లూ, పిల్లలూ, వంశమూ, మిత్రులూ, బ్రతుకూ ఏర్పడ్డాయి—మేమిద్దరం— విడివిడిగా, వేరువేరుచోట్ల వుంటున్నాం! ఒకరొకరం కలుసుకోలేదు— కాని బహుశా చాలచోట్ల —మధుర భావాల్లో కలుసుకుంటూనే ఉన్నాం. ఎందుకంటే నేను చేసేదే ఆమె చేస్తుంటుంది, ఆమె ఆలోచించేవిధంగానే నేనూ ఆలోచిస్తుంటాను. ఎక్కడయితే తృష్ణ తగ్గుతుందో, ఎక్కడయితే అత్యాచారాలు తొలగి పోతుంటాయో, ఎక్కడయితే ప్రేమ కొద్దిగానయినా ముందుకు వ్యాపిస్తుందో అక్కడ ప్రపంచం ముందు కన్నా మంచిదిగా ఉంటుంది. నావల్లా, స్వర్ణ వల్లా, మాకు మల్లే మంచి చెడ్డా యోచించి పనిచేసే లక్షల కొలదీ, కోట్లకొలదీ ప్రజలవల్ల యీ ప్రపంచం యింకా మంచిదిగా అవుతుంది—ఇదేం తక్కువ పనా?'

'అయితే నువ్వు సంతోషంగా ఉన్నావు కదూ?' చిరునవ్వు నవ్వుతూ అన్నాడు చందమామ.

'ఆహా!'

'మరి స్వర్ణో?'

'ఆమె కూడా.'

చందమామ మళ్ళా చిత్రంగా నవ్వాడు. అతని నవ్వును నే వర్ణించేసుకోలేక పోయాను. ఒక్కసారిగా చందమామ అన్నాడు: 'నీకు స్వర్ణ ఎప్పుడయినా జ్ఞాపకం వచ్చిందా?'

'ఆహా! అప్పుడప్పుడు. మత్తెక్కించే వర్షం వెలిసిననాటి సాయంత్రం, ఆకాశ మంతా మేఘాలు లేకుండా స్వచ్ఛంగా ఉంటూ, బొట్లు బొట్లుగా అరుణ వర్ణం వ్యాపించిన సంధ్యా సమయంలోనూ, రాత్రి నీలి మంటలల్లే విడిపోయినప్పుడూ, సముద్ర పొడ్డున 'అబాబీల్' పిట్ట పోగొట్టుకున్న తన యింటి కోసం వెదుకుతూ ఆ స్తబ్దతలో తిరుగులాడేటపుడు. అటువంటపుడు నేను ఆవేశంతో, అశాంతిగా ఒంటరిగా యింటినుంచి వచ్చేస్తుంటాను. నా జీవితపు శిథిలమైన నిర్జీవ తీరాల్లో నన్ను కలుసుకోవాలని నా ఆత్మ సముద్రంతో స్వర్ణ కోసం పిచ్చి వాడిలా వెదుకుతూ పరుగిడుతూ ఉంటాను.'

చందమామ మెల్లగా నవ్వాడు. నేను అన్నా— 'నవ్వు నవ్వు తావయ్యా. ఎందుకు నవ్వవ్ ఇదంతా నీ నేరం గనుక.'

'నాదా?!' విస్మయంతో అన్నాడు చందమామ— 'అదెలా?'

"ఎలాగంటే నీ పెరుగున్న ప్రేమ గురించి స్వర్ణకి నచ్చచెప్పలేదు. వేలకొలది వత్సరాల నుంచి ప్రేమికుల హృదయాల్లో సంభాషించావు. దాంతో దుఃఖం చూశావు జూలియట్ పెదాల్ని విడిపడం చూశావు. శకుంతల కళ్ళనీళ్ళని తుడిచావు, 'హీర్' మురళీగానం విన్నావు. 'రాంఝా' గుండెల్ని నీ మెత్తని చేత్తో స్పృశించావు. తన ప్రియాన్వేషణలో సావిత్రి నరక ద్వారం చేరడంకూడా చూశావు. నీకు చెప్పాలని ఉంటే స్వర్ణకి నచ్చచెప్పేవాడవు అనుభవంతో చెప్పిన నీ సలహావల్ల ఆమె లాభము పొంది ఉండును. కాని నువ్విలా ఎందుకు చేశావు? నీ హృదయంలో కుళ్లఉంది అందుకే యింత ప్రకాశవంతుడివైనా నీలో యింతింత పెద్ద పెద్ద మచ్చలున్నాయ్!"

చందమామ నవ్వి, అన్నాడు: 'నన్ను చంద్రుణ్ణనుకున్నావేమో! నేను చంద్రుణ్ణి కాను. నా ఛాతీమీద నువ్వు చూసిన మచ్చలున్నవే, అవి నాకు ప్రేమవల్ల సంక్రమించినవే. ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ ప్రేమ పిరికివాళ్ళ దగ్గర ఉండవలసివస్తుందో, అప్పు డొక్కో గాయం తగిలేది నా ఛాతీకి. నీ పిరికితనం తాలూకు దోషం నా కంటగట్టబోకు. ఈ గాయాలన్నీ మీ రిచ్చినవే!'

"కాని .... నే నడుగుతున్నాను...." చందమామ నా మాట మధ్యలోనే తుంచేసి అన్నాడు— "ఇక వెళ్ళిపో. నేను చెప్పవలసినదంతా చెప్పేశాను. ఇంకో మనిషెవరో నాతో మాట్లాడ్డానికి వస్తున్నాడు."

—అనువాదం: "నిర్మలానంద"

